

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ యాదాద్రి సూర్యాపేట

శుక్రవారం 01, ఆగస్టు 2025 పేజీలు - 8


# మంచి విద్య అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

## రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి






**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

మంచివిద్యనందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి అన్నారు. గురువారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాల సమీపంలో 40 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాల భవనానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ చదువుతోనే అభివృద్ధి సాధ్యమని, అందువల్ల విద్యార్థులు బాగా చదువుకోవాలని అన్నారు. ప్రస్తుతం మహిళా ప్రాంగణంలో నిర్వహిస్తున్న నర్సింగ్ కళాశాలలో రెండు రోజుల్లో తాగునీటి ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని, నెల రోజుల్లో ప్రతీక్ ఫౌండేషన్ సహకారంతో బాత్రూంలు, ఇతర సౌకర్యాలన్నీ కల్పిస్తామని తెలిపారు. కేరళలో 99.9% అక్షరాస్యత ఉండగా, మన రాష్ట్రంలో 60 శాతం ఉందని, విద్య, నైపుణ్యాలు పెంపొందింపజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీతో పాటు, అన్ని రకాల విద్యా సదుపాయాలు కల్పిస్తున్నదని అన్నారు. నర్సింగ్ విద్యార్థులు చదువు పైన దృష్టి సారించాలని, సెల్ ఫోన్ జోలికి వెళ్ళవద్దని, ప్రజలకు మంచి సేవలు అందించాలని, సమయాన్ని వృధా చేసుకోవద్దని అన్నారు. ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేసినట్లు మంత్రి వెల్లడించారు. ఈ నెల 4 న ప్రభుత్వ వైద్య కళాశాల పక్కనే 150 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాటశాల పనులకు భూమి పూజ చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. అనంతరం మంత్రి వీ ం డ ి య ా ప్ర తి ని ధ ు ల తో మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిందని, ముఖ్యంగా 20 వేల కోట్ల రూపాయలతో రాష్ట్ర వ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశా లలు నిర్మించనున్నదని తెలిపారు. తమ ప్రభు త్వం అధికారంలోకి వచ్చాక మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో 100 కోట్ల రూపాయలతో భవనాలు నిర్మించామని, ఫ్యాకల్టీ, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని, ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి ఎల్ఎల్ఎం, ఎం ఫార్మసీ, కోర్సులు, భవనాలు మంజూరు చేశారని, 2026-27 సంవత్స రంలో అడ్మిషన్లు సైతం ప్రారంభం కానున్నాయని, లా, ఫార్మసీకి మంచి డిమాండ్ ఉందని అన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో విద్యాభి వృద్ధికి ఎలాంటి కృషి చేయలేదని అంతేకాక గత ప్రభుత్వం తొమ్మిది వేల కోట్ల రూపాయల ఫీజు రీఎంబర్స్మెంట్ బకాయిలు పెట్టినప్పటికీ గత ప్రభుత్వం చేసిన అప్పులకు ప్రతినెల 6000 కోట్ల వడ్డీ చెల్లిస్తున్నప్పటికీ మంచి విద్యను అందించాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టికి కేంద్రీకరించినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ మిగతా 3లో

ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రుల్లో....

# వైద్య పరికరాలు కల్పిస్తాం...

## రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి





**నల్గొండ జిల్లా బ్యూరో**

నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలోని అన్ని విభాగాలలో అవసరమైన వైద్య పరికరాలు, సౌకర్యాలను కల్పిస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఇందుకుగాను అవసరమైన ప్రతిపాదనలను తక్షణమే రూపొందించి సమర్పించాల్సిందిగా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో అభివృద్ధిపరిచిన డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించారు. అంతేకాక డయాలసిస్ కేంద్రానికి వచ్చిన నూతన వైద్య పరికరాలను పరిశీలించారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్ ఛాంబర్లో ఆసుపత్రి వైద్యులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో వైద్య రంగాన్ని బలోపేతం మిగతా 3లో

# నీట్ పిజి పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## అదనపు కలెక్టర్



సూర్యాపేట కలెక్టరేట్, మేజర్న్యూస్ : నీట్ పిజి పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ రాంబాబు తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో అదనపు కలెక్టర్ చాంబర్లో నీట్ పీజీ పరీక్ష నిర్వహణ, ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా లో ఆగష్టు 3వ తేదీన ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరగనున్నాయన్నారు. పరీక్షకు రెండు కేంద్రాలు మిగతా 3లో

# సూర్య కథనానికి అపూర్వ స్పందన

## – ఆక్రమణకు గురైన ఊరచెరువుని సర్వే చేసి హద్దులు బాతిన అధికారులు



సూర్య

27 May 2025 - Page 1

కబ్జా కోరల్లో చిక్కుకున్న దిర్శించర్ల ఊర చెరువు

- ఇటుక బట్టీల వద్ద భారీ చెరువు మట్టి డంపు
- కాసులు కురిపిస్తున్న చెరువు మట్టి
- వ్యాపార కేంద్రంగా మారిన చెరువు
- అక్రమార్కులకు రాజకీయ అండదండలు
- రాజకీయ ఒత్తిడితో ఏం చేయలేని అధికారులు



నేరేడుచర్ల,మేజర్న్యూస్ః మే 27వ తేదీన కబ్జా కోరల్లో చిక్కుకున్న మండలంలోని దిర్శించర్ల ఊర చెరువు సూర్య కథనానికి అపూర్వ స్పందన లభించింది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురువారం మండల తహసీల్దార్ సురగి సైదులు, డిఈఈ అమరేందర్రెడ్డి,ఏఈలు శ్రీనివాస్,నవీన్, వర్క్ ఇన్స్పెక్టర్ రాము సర్వేనెంబర్ 52లో గల ఆక్రమణకు గురైన ఊర చెరువును సర్వేచేసి హ ద్దులు బాతి జెసిబీతో గాడికొట్టడం జరిగింది. ఊర చెరువులను ఆక్రమణకు గురిచేసిన వారికి నోటీసులు జారీ చేసినట్లు తహసీల్దార్ సైదులు తెలిపారు. మళ్లీ ఊర చెరువును ఆక్రమణకు గురిచేస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

# సిపిఐ రాష్ట్ర నాల్గ మహాసభలను జయప్రదం చేయాలి



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : ఆగస్టు 19 నుండి 22 వరకు మేడ్చల్‌లో జరగనున్న సిపిఐ నాల్గవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు కోరారు. గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసి పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం మొట్టమొదట పిలుపునిచ్చిన పార్టీ సిపిఐ అని, దున్నేవాడికి భూమి కావాలని తెలంగాణ సాయుధ పోరాటం నిర్వహించి పదిలక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన ఘనచరిత్ర సిపిఐ పార్టీ అని ఆయన అన్నారు. సిపిఐ రాష్ట్ర మహాసభల్లో అధిక సంఖ్యలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. మహాసభలకు సిపిఐ జాతీయ కార్యదర్శి డి.రాజా, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు, సిపిఐ నాయకులు చాడా వెంకటరెడ్డి,పల్లా వెంకటరెడ్డి,సత్యం,గన్నా చంద్ర శేఖర్ పాల్గొంటారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో యల్లబోయిన సింహాద్రి, చిలకరాజు శ్రీను, ఊదర వెంకన్న, కొమ్రరాజు వెంకట్, పరికె భరత్ పాల్గొన్నారు.

# అదనపు భారంతో ప్రయాణికుల ఇబ్బందులు



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : నేరేడుచర్ల నుండి మిర్యాలగూడకు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్‌కుమార్ అన్నారు. ప్రయాణికులకు పడుతున్న అదనపు భారంపై మిర్యాలగూడ ఆర్టీసీ డిపో మేనేజర్ రాంమోహన్‌రెడ్డికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టోల్‌గేట్ ఛార్జీలు పెరిగాయని టిజిఆర్టీసీ బస్సు ఛార్జీలను పెంచిందని, 15 కి.మీ దూరానికి సూపర్ లగ్జరీకి రూ.95లు, లగ్జరీ బస్సుకు రూ.70లు, ఎక్స్‌ప్రెస్‌కు రూ.30లు ఉండేదని,ఇప్పుడు రూ.65లు చెల్లించాల్సి వస్తుందన్నారు.ఆర్డీనరీ బస్సుకు అయితే రూ.30 టికె ట్ ఉండేదని ప్రస్తుతం రూ.50లు తీసుకుంటున్నారని అన్నారు. ప్రయాణికులపై పడుతున్న భారాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలి ఆయన డిఎంను కోరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి ఎం.డి షోయబ్ పాల్గొన్నారు.

# రక్తదానం సామాజిక బాధ్యత



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్: రక్తదానం చేయడం సామాజిక బాధ్యత అని జనచైతన్య ట్రస్ట్ సభ్యులు పారా సాయి,పిల్లి శివశంకర్, దగ్గుబాటి రమేష్, నవీ, కాశీవిశ్వనాథ్, సాయి, జయంత్‌లు అన్నారు. స్థానిక సింధూ హాస్పటల్ నందు నేరేడుచర్లకు చెందిన నకిరేకంటి ప్రసాద్ అనే వ్యక్తికి సర్జరీ నిమిత్తం ఏ నెగిటివ్ రక్తం రెండు యూనిట్లు అత్యవ సరం కావాలని నగేష్ అనే వ్యక్తి జనచైతన్య ట్రస్ట్ సభ్యులకు తెలియజేయడంతో ట్రస్టు సభ్యులు స్పందించి ఏ నెగిటివ్ కలిగిన రక్తదాతలు అనిల్, రాజులతో మాట్లాడి రక్తదానం చేపించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులు మాట్లాడుతూ ప్రాణప్రాయ స్థితిలో ఉన్న వారిని కాపాడుకోవడం మనిషి కనీస ధర్మమని తెలుసుకుని ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి రక్తదానం చేయాలన్నారు. ప్రతి ఒక్కరు సంవత్సరానికి రెండుమూడు సార్లు రక్తదానం చేయవచ్చన్నారు.

# చట్టాలపై పౌరులు అవగాహన కలిగి ఉండాలి

## – మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి




హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : ప్రతి ఒక్క పౌరుడు భారత రాజ్యాంగ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం మున్సిపాలిటి పరిధిలోని 1వ వార్డు దద్దనాలచెరువులో వందరోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డితో పాటు పోలీస్ అధికారులు మాట్లాడుతూ చట్టం అందరికి ఒకే విధంగా వర్తిస్తుందని, అన్యాయాన్ని ఎదురించే ధైర్యం అందరిలో కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# పదవివిరమణ విద్యాసేవకు ముగింపు కాదు



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : పదవి విరమణ విద్యాసేవకు ముగింపు కాదని పలువురు అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు కళాశాల ప్రధానాచార్యులు జానపాటి కృష్ణయ్య పదవి విరమణ సన్మాన కార్యక్రమం కళాశాల ఆవరణలో ఇంఛార్జి ప్రిన్సిపల్ గుంటుపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. పదవి విరమణ సన్మాన కార్యమ్రానికి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి భానునాయక్, నడిగూడెం, తిరుమలగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ విజయనాయక్, మృత్యుంజయ పాల్గొని కృష్ణయ్యను శాలువాతో సన్మానించారు. అదే విధంగా కళాశాల తరపున ఇంఛార్జి ప్రిన్సిపల్,అధ్యాపకులు శాలువా సన్మానించి సన్మానపత్రాన్ని అందచేసి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాశాఖలో కృష్ణయ్య చేసిన సేవలను కొనియాడారు.కార్యక్రమంలో మారం హేమ చందర్, బ్రహ్మచారి,శ్రీనివాస్‌రెడ్డి, నాగుల్ మీరా,రమేష్, నరసింహారావు, శోభారాణి, అరుణ్, జ్యోతి,మహేష్, తేజ, తిరుమలరావు,శ్రీకాంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

# హక్కులకు భంగం కలిగిస్తే చర్యలు

## ఎస్సై డి.అశోక్

మోటకొండూర్, మేజర్‌న్యూస్ : సమాజంలో ఎవరి హక్కులకు భంగం కలిగించవద్దని, చట్టంపై అవగాహన కలిగి ఉండాలని ఎస్సై డి అశోక్ అన్నారు. మండలంలోని దిలావర్పూర్ గ్రామ సచివాలయంలో పౌర హక్కుల అవగాహన గ్రామసభ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ కుల, మత, వర్గ, వివక్ష, అంటరానితనం, మూఢ విశ్వాసాలపై ఆయన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ విజయలక్ష్మి, వార్డెన్ ఆనంద్, ఆర్ఐ ఆసిఫ్, జగన్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ప్రెస్‌క్లబ్ నూతన కమిటి ఎన్నిక




మోటకొండూర్, మేజర్‌న్యూస్ : మోటకొండూర్ మండల ప్రెస్‌క్లబ్ నూతన కమిటిని కమిటి సభ్యులు గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా లోడె చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడిగా మానెగల్ల విక్రమ్, ప్రధాన కార్యదర్శిగా సురవంగ శ్రీనివాస్, కార్యదర్శిగా ఉమాశంకర్, కోశాధికారిగా వంగపల్లి మొగులయ్య, సహాయ కోశాధికారిగా మహ్మద్ షానూర్ బాబా, సహాయ కార్యదర్శులుగా బొజ్జ రమేష్, పన్నీరు భరత్, నభీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# వన మహోత్సవం కింద ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

## రోడ్లు, భవనాలు, సినీమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్గొండ జిల్లా బ్యూరో






భవిష్యత్తు తరాల బాగును దృష్టిలో ఉంచుకొని వనమహోత్సవం కింద ప్రతి ఒక్క రూ మొక్కలు నాటాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగం గా గురువారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని నల్గొండ ఆర్డీవో కార్యాలయంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు, వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు మొక్కలు నాటడం తప్పని సరి అని, రానున్న తరాలు కాలుష్యం బారిన పడకుండా ఉండేందుకు చెట్లే ఆధార మని, అందువల్ల ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటాల్సిన అవసరం ఉందని చెప్పారు. వనమహోత్సవం కింద జిల్లాకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని తప్పనిసరిగా పూర్తి చేయాలని, ప్రత్యేకించి ఆయా శాఖలు వాటి కేటాయించిన లక్ష్యం ప్రకారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు .వర్షాకాలం పూర్తయ్యేలోపే మొక్కలు నాటడం పూర్తిచేయాలని, ఇందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని చెప్పారు. అనంతరం మంత్రి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నల్గొండ మండలం, వెలుగు పల్లి గ్రామానికి చెందిన రిషికేశ్ పిడుగుపాటుకు మరణించగా వారి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రెండు లక్షల రూపాయల చెక్కును అందజేశారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ,నల్గొండ ఆర్డీఓ వై. అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్, తదితరులు మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ది కోదాడ కాన్వాసింగ్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



కోదాడ, మేజర్‌న్యూస్ : ది కోదాడ కాన్వాసింగ్ అసోసియేషన్ నూతన కమిటీని గురువారం సంఘ సభ్యులంతా కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అర్వపల్లి హనుమంతరావు, ప్రధాన కార్యదర్శి గడ్డం రాంబాబు, ఉపాధ్యక్షులు చాప గోవిందరావు, సహాయ కార్యదర్శి ఓరుగంటి శ్రీనివాసరావు, కోశాధికారిగా సముద్రాల బద్రిష్‌తో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు ముఖ్యంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వంగవీటి రామారావు మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహకారంతో అసోసియేషన్ అభివృద్ధికి, సభ్యులకు, గుమస్తాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. సంఘ సభ్యులు అందరూ కలిసి ఎటువంటి ఎన్నికలు లేకుండా ఇతరులకు ఆదర్శంగా నిలిచే విధంగా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం అభినందనీయమన్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గం అసోసియేషన్ బలోపేతానికి కృషి చేయాలన్నారు. అనంతరం గుమస్తాల సంఘం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అనంతు సైదులు, ఉపాధ్యక్షులుగా వెంకట రాజారావు, ప్రధాన కార్యదర్శిగా వేమూరి నరసింహమూర్తి, సహాయ కార్యదర్శి పల్లా నాగరాజు, కోశాధికారిగా కొల్ల సురేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గట్ల కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు పిన్నపురెడ్డి వీరారెడ్డి, ఓరుగంటి ప్రభాకర్, వెంపటి వెంకటేశ్వరరావు, వెంపటి మధుసూదన్, ఓరుగంటి పురుషోత్తం, చల్ల ప్రకాష్, పర్వతాలు, అలీ భాయ్, గుడుగుంట్ల రఘు, సాయి, వీరయ్య, గరినే శ్రీధర్, తూనం కృష్ణ, రామినేని శ్రీనివాసరావు, యలమందల నరసయ్య, కనగాల నాగేశ్వరరావు, ఆవుల రామారావు, తోట శ్రీను, పైడిమర్రి వెంకటనారాయణ పాల్గొన్నారు.

# మంచి విద్య అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

నర్సింగ్ కోర్స్ చాలా ఉత్తమమైనదని, వైద్యరంగంలో నర్సింగ్ అనేది మొదటి అడుగు అని అన్నారు. రోగులు ముందుగా స్టాఫ్ నర్స్‌ని సంప్రది స్తారని, డాక్టర్ కన్నా స్టాఫ్ నర్స్ ముఖ్యమని, రోగి ప్రాణాలు కాపాడటంలో స్టాఫ్ నర్స్ పాత్ర ఎంతో ఉంటుందని అన్నారు. భవిష్యత్తులో మెడికల్ టూరిజంలో అనేక ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, అందువల్ల నర్సింగ్ విద్యార్థులు బాగా చదువుకోవాలని, ప్రస్తుతం నిర్మించనున్న నర్సింగ్ కళాశాల భవనంలో స్టాఫ్ క్వార్టర్స్‌ను నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, ఆర్‌డిఓ వై.అశోక్ రెడ్డి, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రశాంతి తదితరులు ఉన్నారు.

# వైద్య పరికరాలు కల్పిస్తాం...

(మొదటిపేజీ తరువాయి)

చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి ద్వారా ప్రజలకు మరిన్ని వైద్య సేవలు అందించడంలో భాగంగా పోస్టుల భర్తీతో పాటు, ఎన్‌ఐసి, పిఐసి, ఆర్థోపెడిక్ తదితర అన్ని విభాగాలలో కావాల్సిన సౌకర్యాలను ఏర్పాటు చేస్తామని, అలాగే బ్లడ్ బ్యాంక్‌కు అవసరమైన రిఫ్రిజిరేటర్ ఇతర సౌకర్యాలను కల్పిస్తామని తెలిపారు. ఇందుకు కావలసిన సౌకర్యాలు, వైద్య పరికారాల పై స్పష్టంగా ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. త్వరలోనే బ్లడ్ బ్యాంక్ ద్వారా ఉచిత రక్తదాన శిబిరాన్ని నిర్వహించేందుకు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ప్రసవం తర్వాత తల్లికి, బిడ్డకు పనికి వచ్చేలా ఎంసిహెచ్ కిట్లను అందించేందుకు అన్ని వస్తువులతో కిట్లను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని, ఇందుకు ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా అవసరమైన సహాయాన్ని అందజేస్తామని తెలిపారు. ఖాళీగా ఉన్న ఫిజీషియన్, సర్జన్ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశిం చారు. ఆస్పత్రికి అవసరమైన ఇతర మౌలిక వసతులు, భవనాలు, సివిల్ పనులు, పోస్టులకు సైతం ప్రతిపాదనలు సమర్పించాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అరుణ కుమారి, డిఎంహెచ్‌ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డిఎం హెచ్‌ఓ వేణుగోపాల్ రెడ్డి, ఆసుపత్రి వైద్యులు, తదితరులు ఈ సమక్షా సమావేశానికి హాజరయ్యారు.

# సీసీ రోడ్డుపై నిలిచిన నీళ్లను పరిశీలిస్తున్న సిపిఎం బృందం



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని కక్కిరేణి గ్రామంలో సిపిఎం ప్రజా సమస్యల పరిశీలలో భాగంగా గురువారం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య గ్రామంలో ఉన్న పలు సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో అర్హులుగా ఉన్న నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, అర్హులుగా ఉన్న రేకులతో చిన్న గదిలో ఉంటున్న ఇల్లును పరిశీలించడం జరిగిందనీ మొదటి ప్రాధాన్యతలో వికలాంగులకు అవకాశం కల్పిస్తామని చెప్పిన ప్రభుత్వం వారికి ఎలాంటి ఆస్తిపాస్తులు లేకున్నా ఇల్లు మంజూరు కాకపోవడంతో నిరాశలో ఉన్నారని వెంటనే స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ఇల్లు లేని వారిని గుర్తించి వేంటనే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని, జల్లెల పెంటయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు వేముల సైదులు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు గంటేపాక శివకుమార్, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి కన్నెబోయిన యాదయ్య, ఎస్‌ఎఫ్‌ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్, బాలకృష్ణ, పూలమ్మ, మంగమ్మ, రమాదేవి, రాములు, నరసింహ, శివ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల అభివృద్ధి ప్రభుత్వం లక్ష్యం

**- బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య**



మునగాల, మేజర్‌న్యూస్ : పేదవారికి కడుపు నింపే ఆహార భద్రత కల్పించే సన్నబియ్యం, నూతన రేషన్ కార్డుల కార్యక్రమాన్ని మించిన సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలో లేవని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య అన్నారు. మునగాల మండల పరిధిలోని తాడ్వాయి గ్రామంలో గ్రామ పంచాయతీ వద్ద గురువారం లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన దరఖాస్తులు మీసేవ ద్వారా వచ్చిన దరఖాస్తులు పరిశీలన చేసి వాటి ఆధారంగా ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. అర్హులైన వారందరికీ సన్న బియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ గట్టు ఉపేందర్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు, మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సోమపంగు గోపి, యూత్ నాయకులు జిల్లేపల్లి వినయ్, రేషన్ డీలర్ కస్తాల లక్ష్మి, మాజీ వార్డు సభ్యురాలు మచ్చ మంగతాయరమ్మ, కె.లింగయ్య, లబ్ధిదారులకు తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పిజి పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

సూర్యాపేటలోని శ్రీవెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల అమరావతి నగర్, కోదాడలోని సన ఇంజనీరింగ్ కళాశాలలో నీట్ పీజీ పరీక్ష నిర్వహించనున్నట్లు వివరించారు. వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో 180, సన ఇంజనీరింగ్ కళాశాలలో 50 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారన్నారు. అభ్యర్థులను నిశిత తనిఖీ తదుపరి పరీక్షే కేంద్రాల్లోకి అనుమతించాలని సూచించారు. ఉదయం 7 గంటల నుండి 8.30 గంటల వరకు అనుమతిస్తారని ఆ తదుపరి అనుమతి ఉండదన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. పరీక్షే కేంద్రాల్లో అత్యవసర వైద్య సేవలతోపాటు ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అందుబాటులో ఉంచాలన్నారు. అత్యవసర సేవలకు గాను అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని తెలిపారు. అభ్యర్థులకు మంచినీరు అందించాలని, పరీక్షా కేంద్రాలలో వ్యర్థాలు లేకుండా పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ కమీషనర్‌ను ఆదేశించారు. అభ్యర్థులు, సిబ్బంది పరీక్ష కేంద్రాల్లోకి సెల్‌ఫోన్స్, ట్యాబ్స్, బ్లూటూత్, స్మార్ట్‌వాచ్, ఇయర్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ అనుమతి లేదని, షూస్ బెల్ట్, ఆభరణాలు ధరించవద్దని తెలిపారు. ఫుల్‌హ్యాండ్ షర్ట్స్ ధరించి రావొద్దన్నారు. పరీక్ష కేందాల సమీపంలో 163 సెక్షన్ అమల్లో ఉంటుందని, సమీపంలోని జిరాక్స్ కేంద్రాలు మూసివేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఏఎస్పీ రవీందర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఈ విద్యాభాస్కర్, జిల్లా వైద్యాధికారి పి చంద్రశేఖర్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్‌లు, ఆర్టీసీ డిఎం లక్ష్మినారాయణ, సూర్యాపేట తహశీల్దార్ సిహెచ్ కృష్ణయ్య, మున్సిపల్ కమీషనర్ హన్మంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎక్సైజ్ పాలసీ విధానాన్ని అమలు చేయెుద్దు



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః నూతన ఎక్సైజ్ పాలసీ విధానాన్ని అమలు చేయొద్దని భాజపా పట్టణ అధ్యక్షురాలు అన్నారు. గురువారం భాజపాఆధ్వర్యంలో చౌటుప్పల్ సిఐ మన్మద కుమార్‌కి, మండల రెవెన్యూ అధికారి వీరా బాయికి వినతి పత్రం అందజేశారు. ఈ సంధర్భంగా ఆమే మాట్లాడుతూ గత ప్రభుత్వల రాష్ట్రంలో 2620 మధ్యం దుకాణాలను టెండర్ పోటిని పెంచి సుమారు లక్ష 25 వేల టెండర్లు వేయించి 2500 కోట్లు ఆదాయం వచ్చినట్లు చూపించారన్నారు. ఈ టెండర్ల వలన మధ్యతరగతి వారిని దోచుకొని నాటి ప్రభుత్వనికి రెట్టింపు మోసంతో నేటి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల త్రాగుడు మూడింతలు చేసే ప్రయత్నంలో ఉన్నట్లు తెలిపారు. తెలంగాణ ఎక్సైజ్ సమూల మార్పులు అంటూ తెలంగాణ ప్రజల ఆరోగ్యం పనంగా పెట్టి ఎక్సైజ్ శాఖ ద్వారా ఆదాయ మార్గం ఎంచుకొని ఆ డబ్బులనే కొన్ని సంక్షేమ పథకాలకు ప్రభుత్వం ఉపయోగించే విధానాన్ని బీజేపి పార్టీ వ్యతిరేకిస్తుందన్నారు. తెలంగాణలో విచ్చలవిడి మధ్యంతో ప్రజల ఆరోగ్యాలతో ప్రభుత్వం చెలగాటం ఆడుతుందన్నారు. టెండర్లల్లో పోటి తత్వన్ని పెంచి నిరుద్యోగ మధ్య తరగతి కుటుంబాలను నిలువునా దోచుకొవడం బాధకరమన్నారు. నూతన ఎక్సజ పాలసీ విధానాన్ని విరమించుకోవాలని లేనిపక్షన దాడి చేస్తామని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు కె ఆశోక్, దూడల బిక్షం, గుండబోయిన వేణు, బత్తుల జంగయ్య, ఉబ్బు బిక్షపతి, కడారి ఐలయ్య, వంగాల రమకాంత్ , బుడ్డ సురేష్ , సప్పిడి లింగారెడ్డి, వనం ధనంజయ తదితరులు పాల్గోన్నారు.

# ఎన్‌ఎఫ్‌బిఎస్ దరఖాస్తు చేసుకోవాలి

**తహశీల్దార్**



సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం (ఎన్.ఎఫ్.బి.ఎస్) క్రింద వితంతువులకు 20వేల రూపాయలు అందిస్తున్నట్లు తహశీల్దార్ సిహెచ్ కృష్ణయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ స్కీము దారిద్ర్యరేఖకు దిగువ ఉన్న వాళ్ళు అర్హులని తెలిపారు. 18 నుండి 55 సంవత్సరాలు గల వితంతువులు ఆధార్‌కార్డు, మరణ ధృవీకరణ పత్రం, వారసత్వ ధృవీకరణ పత్రం, బ్యాంక్ అకౌంట్, రేషన్ కార్డు, కుల ధృవీకరణ పత్రం తదితర జిరాక్స్‌లతో తహశీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేయాలని కోరారు.

# వర్షానికి కూలిన ఇంటి పై కప్పు



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణంలోని 26 వార్డు బస్టాండ్ పక్కన వీధిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ బాగ్దాద్ నివాసం ఇటీవల కురిసిన వర్షాలకు నాని గురువారం ఇంటి పైకప్పు కూలిపోయింది. ఆ సమయంలో ఇంటిలో ఎవరూ లేకపోవ దంతో ప్రమాదం తప్పింది. ఇంట్లో ఉపయోగించుకునే సామాగ్రి పూర్తిగా ధ్వంసం అయ్యాయి. ప్రభుత్వం సహకారం అందించి ఆదుకోవాలని బాధితులు కోరారు కోరారు.

# కేజీబీవీలో ఇంటర్మీడియట్ స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం



నేరడుగొమ్ము, మేజర్‌న్యూస్ : నేరడుగొమ్ము మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల ఇంటర్ కళాశాల నందు బైపిసి, ఎమ్మెల్టి కోర్సులకు స్పాట్ అడ్మిషన్లకు ఆసక్తిగల బాలికలు దరఖాస్తు చేసుకోవాలని కస్తూర్బా గాంధీ బాలికల ఇంటర్ కళాశాల ప్రత్యేక అధికారిని జి.శ్వేత ఒక ప్రకటనలో తెలిపారు. మండల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 2025-26 విద్యా సంవత్సరం ఇంటర్ కళాశాలగా అప్గ్రేడ్ అయ్యిందని చెప్పారు. ఈ సంవత్సరం కస్తూర్బా గాంధీ ఇంటర్ కళాశాలకు బైపిసి, ఎమ్మెల్టీ కోర్సులకు బైపిసి 40 సీట్లు, ఎమ్మెల్టీ 40 సీట్లు మంజూరు అయినట్లు తెలిపారు. బైపీసీలో 40 సీట్లకు గాను 26 సీట్లు ఖాళీగా ఉన్నాయని ఎమ్మెల్టీలో 40 సీట్లకు గాను 26 సీట్లు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. 10వ తరగతి బాలికలు స్పాట్ అడ్మిషన్లు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# ముల్కలపల్లిలో ఘనంగా గర్భగుడి శిలాతోరణ మహోత్సవం



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండలంలో ముల్కలపల్లి గ్రామంలో గర్భగుడి శిలాతోరణ మహోత్సవాన్ని గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళలందరూ శిలా తోరణాలను కుంకుమ పసుపుతో అలంకరించారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ గర్భగుడి శిలాతోరణం (గడప) ప్రతిష్టాపించారు. ఆలయానికి గుమ్మడికాయలతో దిష్టి తీసి, తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారిని, ఆలయ నిర్మిస్తున్న శిల్పులను, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ అంతరాయం

దామరచర్ల, మేజర్‌న్యూస్ : దామరచర్ల సబ్ స్టేషన్ పరిధిలోగల వాడ్ప జిపి ఫీడర్ కింద ఉన్న గ్రామ విద్యుత్ వినియోగదారులకు తెలియజేయునది శుక్రవారం ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుంది ఎందుకనగా సబ్ స్టేషన్‌లో బ్రేకర్ పని చేస్తున్నారు. కావున దయచేసి మీరు మాకు సహకరించవలసిందిగా కోరుచున్నాము.

# వెదిరే పూలమ్మ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

## - బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గ్యారెత్ విన్ ఓవెన్

## - బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గ్యారెత్ విన్ ఓవెన్‌ను మర్యాద పూర్వకంగా కలిసిన వెదిరే మేఘారెడ్డి



మునుగోడు, మేజర్‌న్యూస్ : వెదిరే పూలమ్మ ఫౌండేషన్ సేవలు అభినందనీయం అని బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గ్యారెత్ విన్ ఓవెన్ అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని ప్రభుత్వ ఎంబసీలోని తన డిప్యూటీ హైకమిషనర్ కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా వెదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ వెదిరే మేఘా రెడ్డి మర్యాదపూర్వకంగా ఆయనను కలిసి వేంకటేశ్వరస్వామి జ్ఞాపికను పుష్ప గుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఇరు దేశాల దౌత్య సంబంధాలను గుర్తు చేసుకున్నారు. ప్రత్యేకంగా వెదిరే పూలమ్మ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తు చేస్తూ మేఘా రెడ్డి సేవా కార్యక్రమాలు సోషల్ మీడియా మాధ్యమాల్లో చూస్తుంటానని, ముందు ముందు ఇలాంటి సేవ కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని అభిప్రాయపడ్డారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

## - నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



మునుగోడు, మేజర్‌న్యూస్ : ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మాణంలో ఉన్న ఇళ్ల గ్రౌండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు ఆదేశించారు. గురువారం మునుగోడు ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్‌కు సంబంధించి 5 మండలాల ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు, హౌసింగ్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశం నిర్వహించారు. రెవెన్యూ, రూరల్ హౌసింగ్, పంచాయతీ శాఖల సమన్వయంతో నిర్మాణంలో జాప్యం లేకుండా అనుమతులు, నిధుల విడుదల, పనుల మానిటరింగ్ జరగాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్లు సామాజిక న్యాయానికి ప్రతీక అన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబం మూడునెలల్లో ఇంటికి అడుగుపెట్టేలా చూస్తాం," అని కలెక్టర్ అన్నారు. గ్రౌండింగ్ పనులలో వేగం పెంచాలని, లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అవసరమైతే ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి నిర్మాణాలను సమీక్షించాలని సూచించారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ పిడి ఎస్.రాజ్ కుమార్, చండూరు ఆర్డీవో వి.శ్రీదేవి, రెవెన్యూ అధికారులు, ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది, మండల అధికారులు పాల్గొన్నారు.

# పెన్షన్ల పెంపు హామీని తక్షణమే అమలు చేయాలి

## - హుజూర్‌నగర్‌లో జరిగేచేయూత సభను జయప్రదం చేయాలి



మునగాల, మేజర్‌న్యూస్ : ఆగస్టు 1న హుజూర్‌నగర్‌లో నిర్వహించే చేయూత పెన్షన్ దారుల సభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల రాష్ట్రనాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, వికెచ్పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి పేరెల్లి బాబు, పిలుపునిచ్చారు. గురువారం మండల పరిధిలోని కలకోవ, బారాఖాత్ గూడెం, గ్రామాలలో ఎమ్మార్పీఎస్ గ్రామశాఖఅధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ అధ్యక్షతన ఏర్పాటు చేసిన చేయూత పెన్షన్ దారుల సమావేశం నిర్వహించి, వారు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో భవిష్యత్తు పోరాటాలకు గ్రామస్థాయిలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాలను బలోపేతం చేయడానికి కృషి చేస్తుందని, అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వృద్ధులకు వితంతువులకు ఒంటరి మహిళలకు 4000/ రూపాయలు వికలాంగులకు 6000/ రూపాయలు పూర్తిగా అంగవైకల్యం కలిగిన వారికి 15 వేల రూపాయలు పెన్షన్ పెంచాలని అన్నారు అందుకే ఆగస్టు 13న హైదరాబాదులో జరిగే వికలాంగుల ఆసరా పెన్షన్ మహాగర్జన సభను జయప్రదం చేయుట కోసం ఆగస్టు 1న హుజూర్‌నగర్‌లో వికలాంగుల చేయూత పింఛన్దారుల మహాసభను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సభకు పెద్ద ఎత్తున వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు దివాంగులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎంఎస్పి మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను మాదిగ, మౌలానా, ఎమ్మార్పీఎస్ గ్రామశాఖ అధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ, మొలుగూరి శ్రీకాంత్, పల్లె శ్రీరాములు, పనస పుల్లయ్య, ఉప్పయ్య, మండవ వెంకన్న, చిర్ర మైసయ్య, సైదమ్మ, పాతకోట్ల గురవయ్య, కొంపెల్లి వెంకటేశం, ఆయా గ్రామాల వృద్ధులు వికలాంగులు ఒంటరిమహిళలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు విద్యార్థులలో ఆత్మస్థైర్యాన్ని కలిగిస్తాయి


మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ పట్టణంలో, బీసీ భవనంలో గురువారం కరాటే, జూడో సబ్ జూనియర్ పోటీలు, మాస్టర్ శ్రీధర్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ పోటీలలో నెగ్గిన అభ్యర్థులు ఆగస్టు 5, 6,



7 వరంగల్‌లో జరుగు సబ్ జూనియర్ జూడో పోటీలలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె.పర్వేజ్ జూడో జిల్లా సెక్రెటరీ, పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మారం శ్రీనివాస్ బీసీ జేఏసీ కన్వీనర్, దాస రాజు జయరాజు బీసీ జేఏసీ కో కన్వీనర్ చేగొండి మురళీ యాదవ్ బీసీ జేఏసీ కో కన్వీనర్, లాయర్ ఉమాశేఖర్, పేరెంట్స్ పాల్గొన్నారు.


# కృష్ణానది పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### – సిఐ చరమందరాజు



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ః నాగార్జునసాగర్ ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో నీటి ప్రవాహ వరద అతివేగంతో దిగువ ప్రాంతానికి రావడం జరుగుతున్నందున నియోజకవర్గంలోని కృష్ణానది అనుకుని ఉన్న పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గురువారం సిఐ చరమందరాజు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులు మేపడం, వ్యవసాయ మోటార్లు, చేపల వేటకోసం,నీటిమీద ఎలాంటి రవాణా చేయడానికి కృష్ణానది దగ్గరకు వెళ్లేందుకు ప్రయత్నించవద్దని అధికారుల సూచనల మేరకు ప్రజలు ఎప్పటికప్పుడు స్పందించాలన్నారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు కలిగిన అత్యవసర సేవావిభాగం 100 డయల్‌ను వినియోగించు కోవాలని తెలియజేశారు.

# బనకచర్ల ప్రాజెక్టు పట్ల బాబును బదానం చేయడం సరికాదు



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : బనకచర్ల ప్రాజుక్టు నిర్మించడం పట్ల ప్రాంతానికి నష్టం లేదని తెలిసి కూడ బిఆర్ఎస్ పార్టీ అధినాయకులు రాద్ధాంతం చేయడం సరైన ఆలోచన విధానం కాదని, వృథానీరు సముద్రంలోకి పోయే వాటిని వాడుటకు చేసే ప్రాజెక్టు బనకచర్ల ప్రాజెక్టు అని తెదేపా అధినేత చంద్రబాబునాయుడు అని టిడిపి నాయకులు ఇంజమూరి వెంకటయ్య గురువారం ఒక ప్రకటనలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణను అభివృద్ధి చేసిన వారిలో ప్రధానమైనవారు చంద్రబాబునాయుడు అన్నారు. బనకచర్ల ప్రాజెక్టు వివాదం కేంద్ర పరిధిలో ఉన్నదని, కేంద్ర తీసుకునే నిర్ణయానికి ఇరు రాష్ట్రాలు కట్టుడి ఉన్నాయని, ఇప్పటికైన బిఆర్ఎస్ నాయకత్వం చంద్రబాబునాయుడు పట్ల తప్పుడు ప్రచారం మానుకోవాలని ఆయన కోరారు.

# చిన్నోడిని చితకబాదిన అంగన్వాడి ఆయా



నూతనకల్, మేజర్‌న్యూస్ : అంగన్వాడి కేంద్రంలో చదువుతున్న రెండు సంవత్స రాల చిన్నోడిని ఆ కేంద్రంలో పనిచేస్తున్న ఆయా చితకబాదిన సంఘటన మండల పరిధిలోని మాచినపల్లి అంగన్వాడి కేంద్రంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం అదే గ్రామానికి చెందిన కొండి సోమమ్మ అంగన్వాడి కేంద్రం1లో ఆయాగా పనిచేస్తుంది. అంగన్వాడి టీచర్ నెలసరి నిర్వహించే మీటింగ్ లో భాగంగా మండల కేంద్రంలోని ఉన్నతాధికారులతో నిర్వహించే మీటింగుకు హాజరు కాగా కేంద్రంలోని పిల్లలను బాధ్యతగా చూసుకోవాల్సిన ఆయా విచక్షణ కోల్పోయి చిన్నారి బాలుడిని చితక బాధడంతో పిల్లవాడి వీపుపై దద్దుర్లు(వాతలు) వచ్చి విపరీతంగా ఏడవడంతో గమనించిన తల్లిదండ్రులు విషయాన్ని తెలుసుకొని మండల కేంద్రంలోనీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. పిల్లాడిని చితకబాదిన ఆయాపై కఠిన చర్యలు తీసుకొని మరల ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వారు కోరారు.

***అంగన్‌వాడి సూపర్‌వజర్ మంజులత వివరణ***

అంగన్వాడి సూపర్వైజర్ మంజులత ను వివరణ కోరగా పిల్లవాడిని చితకబాదిన సంఘటన మా దృష్టికి వచ్చిందని ఉన్నతాధికారులతో మాట్లాడి అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి ఆయాపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

# దాతల సహకారంతో విద్యార్థులకు ఐడి కార్డులు పంపిణీ



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని అలుగునూరు ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు బుడపురి నరసింహారావు, యశోదమ్మల జ్ఞాపకార్థం పడిదల మాధవరావు మంగతాయమ్మల కూతురు, కుమారుడు స్వాతి, శ్రవణ్‌లు గురువారం ఐడి కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉప్పు నాగయ్య దాతలకు కృతజ్ఞతలు తెలియజేసి మాట్లాడుతూ గ్రామంలోని పాఠశాల విద్యార్థులకు దాతలు సహాయ సహకారాలు అందించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ఎస్.నాగేశ్వరరావు, పి.రేణుక, గ్రామపంచాయతీ కార్యదర్శి ఎన్ రమేష్, పి.వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ మోడల్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

### కళాశాల ప్రిన్సిపల్ పి.నరహరి



దామరచర్ల, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని బోత్తలపాలెంలో గల ఆదర్శ మోడల్ కళాశాలలో 6వ తరగతి కుండి 9వ తరగతి వరకు అదేవిధంగా ఇంటర్మీడియట్‌లో మిగిలిన సీట్ల కోసం స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ పోతురాజు నరహరి ఒక ప్రకటనలో తెలియజేశారు. స్పాట్ అడ్మిషన్లు ఆగస్టు 1 తేదీ నుండి 5వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని సీటు కావలసిన విద్యార్థులు తమ యొక్క ఒరిజినల్ సర్టిఫికెట్లు టిసి స్టడీ సర్టిఫికెట్స్‌తో హాజరు కాగలరని తెలియజేశారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 7013465178.

# పౌర హక్కుల దినోత్సవం



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ మండలంలోని అనాజిపురం గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం తహశీల్దార్ జ్యోతి ఆధ్వర్యంలో పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమంను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ లపై ఎవరైనా కుల వివక్షత చూపినట్లయితే చట్టపరమైన చర్యలు ఎదుర్కొంటారని, తప్పుడు కేసులు కూడా పెట్టొద్దని, వారికి హక్కులుగా వచ్చే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్య రంగంలో వెనుకడుగు వేయవద్దని తెలియచేస్తూ మండలంలో ఇటీవల కాలంలో గ్రూప్ 2 ఉగ్యోగాలు పొందిన ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులను ఆహ్వానించి రానున్న పౌరహ క్కుల దినోత్సవ కార్యక్రమంలో అభినందనలతో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయాలని తహశీల్దార్‌ను కోరారు. తద్వారా వారిని మిగతా వారు ఆదర్శంగా తీసుకొని ప్రయోజకులవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ సీఐ వెంకటేశ్వర్లు, ఎంఈఓ తీపిరెడ్డి గోపాల్ రెడ్డి, మండల వైద్యాధికారి హేమంత్, హెచ్ డబ్ల్యు ఓ రాజాలు బాయి, ఆర్ ఐ దాసరి శ్రీనివాస్, ఏఎస్ఐ శ్రీను, హెడ్ కానిస్టేబుల్ నర్సింహా, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించిన చెరుకు సాహితి




మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (పిఎంశ్రీ) పలివెలలో తెలంగాణ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన త్రిబుల్ ఐటీ ఫలితాలలో బాసరలో ఇంజనీరింగ్ సీట్ సాధించిన గ్రామానికి చెందిన చెరుకు సాహితిని గురువారం ప్రధానోపాధ్యాయులు తాటి శ్రీనివాసులు మరియు ఉపాధ్యాయ బృందం మెమెంటో ఇచ్చి అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ సాహితీ పదవ తరగతిలో 553 మార్కులు సాధించి మునుగోడు మండల ప్రభుత్వ పాఠశాల టాపర్‌గా నిలిచిందని అన్నారు. అంతే కాకుండా ఆమె బాసర త్రిబుల్ ఐటీలో ఇంజనీరింగ్ సీటు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పలివెల పాఠశాలకు ఒక చరిత్ర ఉన్నదని చైతన్యవంతమైన గ్రామంగా పేరు పొందిందనీ పలివెల గ్రామ విద్యార్థి బాసర ఐఐటీలో సీటు సాధించడం పలివెల ప్రభుత్వ పాఠశాలకు గర్వకారణం అని, ఉపాధ్యాయుల యొక్క సమిష్టి కృషితో ఈ ఫలితం సాధ్యమైందన్నారు. ఉపాధ్యాయులను అభినందించారు. సాహితి మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కలెక్టర్ కావాలనే ఆమె కలలు నిజం కావాలని ఆమె లక్ష్యం చేరుకోవడానికి కష్టపడి చదవారన్నారు. పలివెల పాఠశాలలో(2015బి16) విద్యా సంవత్సరంలో చదివిన గోసుకొండ మోహన్ అనే విద్యార్థి ఐ.ఏ.ఎస్ ఎంపిక అయ్యాడని ప్రభుత్వ పాఠశాలలో చదివి ఒక పేద విద్యార్థి కలెక్టర్ స్థాయికి ఎదగడం అసాధారణ విషయమని ప్రభుత్వ పాఠశాలలో మంచి బోధన చేసే ఉపాధ్యాయుల వలన ఇది సాధ్యమైందని అందుకే ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలను ఆదరించి ఉన్న ఊరి బడిలోనే మన పిల్లల్ని చదివించాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రఫీ, పెరిక నరసింహ, ఉయ్యాల యాదయ్య, వెంకటేశ్వర్లు, విలియం రాజు, లక్ష్మీనరసయ్య, గేర నరసింహ, బాలరాజ్, లింగమ్మ, వెంకన్న, రాఘవేందర్, మహేష్, కవిత, సావిత్రి, ప్రియాంక పరాజ్, గణేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ సేవలు మరువలేనివి

### – ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పదవి విరమణ



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు డివిజన్ నీటి పారుదల శాఖలో గత కొన్ని ఏళ్లుగా సేవకు అందించనా ముజిబుద్దీన్ సేవలు మరువలేనివి అని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మణి గార్డెన్ లో ఏర్పాటు చేసిన పదవి విరమణ కార్యక్రానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలోని పలు మండలాల్లో సుదీర్ఘ కాలం పాటు బాధ్యతలు నిర్వహించడంతో పాటు, పలు అభివృద్ధి పనులను విజయవంతంగా పూర్తి చేశారన్నారు. పథకాల అమలులో ఆయన చూపిన నిబద్ధత, పరిపాలనా నైపుణ్యం శాఖకు ఎంతో తోడ్పడినట్లు సహచరులు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొని ఆయన సేవలను స్మరించుకున్నారు. రాబోయే జీవితంలో ఆరోగ్యంగా, ఆనందంగా సాగాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వర రావు, సంపత్ కుమార్, వై.శ్రీనివాస్ రావు, ఆర్ యాదయ్య, వంశీ కృష్ణ, మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# ధోతి ఫంక్షన్‌కు హాజరైన ప్రముఖులు

యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్ : యాదగిరిగుట్టకు చెందిన సీనియర్ జర్నలిస్టు సూర్య దినపత్రిక రిపోర్టర్ బి.అమర్‌నాథ్ కుమారుడు శశినాద్ ధోతి ఫంక్షన్ కార్యక్రమం గురువారం యాదగిరిగుట్ట పట్టణంలోని రెడ్డి సత్రం ఫంక్షన్‌హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి హాజరై చిన్నారి శశినాద్‌ను ఆశీర్వదించారు. సూర్య దినపత్రిక జర్నలిస్టు అమర్నాథ్‌కు ఆయన కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. వీరితోపాటు పలువురు రాజకీయ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు కార్యక్రమానికి హాజరై అమర్నాథ్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు ప్రముఖులతో పాటు జర్నలిస్టులు పెద్ద ఎత్తున హాజరై అమర్నాథ్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి అమర్‌నాథ్ కుమారుడు శశినాథ్‌ను ఆశీర్వదించారు.







# ధర్మారెడ్డి కాల్వ ద్వారా చివరి ఆయకట్టు వరకు సాగు నీరు అందించడమే లక్ష్యం

## నకరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



రామన్నపేట, మేజర్‌న్యూస్ : ధర్మారెడ్డిపల్లి కాల్వా ద్వారా చివరి వరకు సాగు నీరు అందంచడమే లక్ష్యమని, నకరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. స్వయంగా ఆయకట్టు చూట్టు తిరుగుతూ కాలువ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే వేముల వీరేశం శరవేగంగా ఉన్న మిగతా పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గురువారం మండలంలోని వెల్లంకి, సిరిపురం గ్రామాల్లో ప్రవహించే ధర్మరెడ్డి కాలువ నిర్మాణం పనులను అధికారులు, రైతులతో కలిసి పర్యవేక్షించి అతి తొందరలో కాలువ నిర్మాణం పనులను పూర్తి చేసి రైతన్నలకు నీరు అందిస్తమని, ఎమ్మెల్యే వేముల వీరేశం హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ నాంధ్యాల బిక్షంరెడ్డి, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సిరిగి రెడ్డి మల్లారెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు తిమ్మాపురం మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గుత్తా నర్సింహా రెడ్డి, పూస బాలకృష్ణ, గోదాసు పృథ్వీరాజ్, వనం చంద్రశేఖర్, తాటిపాముల శేఖర్ గౌడ్, ఎండి, రేహన్, కూనూరు సాయి కూమార్ గౌడ్, బోడ్డు సురేందర్ రావు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ల పేరుతో బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్



మోత్కూర్, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్ల పేరుతో బీసీలను మోసం చేస్తుందని బిజెపి పట్టణ మాజీ అధ్యక్షుడు పోచం సోమయ్య అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ రిజర్వేషన్ల బిల్లు నుండి ముస్లింలను తొలగించకుండా పార్లమెంటులో బీసీ బిల్లు ప్రవేశపెట్టడం సాధ్యం కాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్ల పేరుతో పథకం ప్రకారం బీసీలను మోసం చేయడానికి అమలు చేయడం సాధ్యం కాకుండా, పార్లమెంటులో బిల్లు ఆమోదించకుండా ఉండడానికి ముస్లింలను బీసీ రిజర్వేషన్లతో ఏర్పాటు చేయడం దుర్మార్గమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తాము తెచ్చిన బీసీ రిజర్వేషన్ బిల్లు బిజెపి ప్రభుత్వం ఆమోదించడం లేదని, ముస్లింలకు వ్యతిరేకమని బురదజల్లే ప్రయత్నం చేస్తుందన్నారు. 4 శాతం ఉన్న ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే, 23 శాతం రిజర్వేషన్లు ఉన్న బీసీలకు ఎంత రిజర్వేషన్లు కల్పిస్తారని కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ బీసీలను, ముస్లింలను తమ వైపు తిప్పుకోవడానికి రిజర్వేషన్ల రాజకీయం చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ఎంపీలు, ముఖ్యమంత్రులు, మంత్రులు ఢిల్లీలో నెల రోజులు నిరాహార దీక్ష చేసిన పార్లమెంటులో బీసీ బిల్లు ప్రవేశ పెట్టడం సాధ్యం కాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి బీసీలపై చిత్తశుద్ధి ఉంటే బీసీ బిల్లు నుంచి ముస్లింలను తొలగిస్తే పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టడానికి సాధ్యమవుతుందని చెప్పారు. ఈ సమావేశంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి అన్నెపు సత్యనారాయణ, కార్యదర్శి ముత్తినేని తిరుమలేష్, నరుకుడుబిందెల శ్రీను, టంగుటూరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎక్సైజ్ పాలసీ విధానాన్ని అమలు చేయొద్దు

## పందుల సత్యం గౌడ్



చండూర్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం తేవాలనుకుంటున్న నూతన మద్యం పాలసీ విధానాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ మున్సిపల్ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ బెల్లకొండ స్వాతికి వినతి పత్రం అందజేశారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ గతంలో బిఆర్‌యస్ ప్రభుత్వం రాష్ట్రంలో 2620 మద్యం దుకాణాలకు గాను టెండర్ల లో పోటీ తత్వాన్ని పెంచి సుమారు లక్ష 25 వేల టెండర్లు వేయించి 2500 కోట్లు ఆదాయం వచ్చినట్లు ప్రకటించి, టెండర్ల ద్వారానే మధ్యతరగతి వారిని దోచుకుంది. నాటి ప్రభుత్వానికి రెట్టింపు మోసంతో ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల త్రాగుడు మూడింతలు చేసే ప్రయత్నంలో ఉన్నదని, తెలంగాణ ఎక్సైజ్ లో సమూల మార్పులు అంటూ తెలంగాణ ప్రజల ఆరోగ్యం పనంగా పెట్టి ఎక్సైజ్ శాఖ ద్వారా ఆదాయ మార్గం ఎంచుకుని ఆ డబ్బులనే కొన్ని సంక్షేమ పథకాలకు ఉపయోగించే విధానాన్ని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. నేటి నూతన ఎక్సైజ్ పాలసీలో గ్రామానికి ఒక నూతన మద్యం దుకాణం, నగరానికి ఒక నూతన పబ్ మంజూరు చేస్తామంటూ, బీర్లను స్థానికంగానే తయారు చేయిస్తామని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే తెలంగాణలో విచ్చలవిడిగా మద్యంతో ప్రజల ఆరోగ్యంతో ప్రభుత్వం చెలగాట మాడుతుందని, నూతన ఎక్సైజ్ విధానంలో గ్రామానికో మద్యం దుకాణాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం బలవంతంగా గ్రామీణ వైన్సులు ఏర్పాటు చేసినట్లయితే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వాటిపై దాడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కోమటి వీరేశం, జిల్లా నాయకులు భూతరాజు శ్రీహరి, అన్నెపర్తి యాదగిరి, బోడ ఆంజనేయులు, సామ వెంకట్ రెడ్డి, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి సోమ శంకర్, ఉపాధ్యక్షులు పల్లెగోని చంద్రమౌళి, చెనగాని శేఖర్, కోశాధికారి మంచుకొండ సాగర్, కారింగు రాజు పాల్గొన్నారు.

# శివ పుత్రుడు విశ్వతేజ్ మొదటి పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న బుసిరెడ్డి పాండన్న



హాలియా, మేజర్‌న్యూస్ : కోటమైసమ్మ, సుమంగళి ఫంక్షన్ హాల్ నందు అల్వాల వాస్తవ్యులు అయినటువంటి వేముల శివ - మౌనికల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై చిన్నారుడు విశ్వతేజ్ మొదటి పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండన్న ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ కుమార్ రెడ్డి, అనుముల మాజీ వైస్ యంపిపి తిరుమలనాధ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి, నెల్లికల్ మాజీ సర్పంచ్ పమ్మి జనార్ధన్ రెడ్డి, ఒర్సు కొండలు, తేజాన్ష్, వేముల వెంకటయ్య, దండుగుల చిన్నయ్య, గజ్జల శివారెడ్డి, వంగాల భాస్కర్ రెడ్డి, గజ్జల నాగార్జున రెడ్డి, ఇస్రం లింగస్వామి, నితిన్, షేక్ అబ్దుల్ కరీం తదితరులు పాల్గొన్నారు.